ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 21.05.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. ఛత్తీస్ గడ్ రాష్ట్రం - నారాయణ్ పూర్ జిల్లాలోని అభూజ్మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది నక్సలైట్లు చనిపోయారు. కాగా, వచ్చే సంవత్సరం మార్చి 31 కల్లా నక్సలిజాన్ని నిర్మూలించడానికి మోది ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.
2. తెలంగాణాలో పునరాభివృద్ధి చేసిన బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోది రేపు దృశ్య మాద్యమం ద్వారా ప్రారంభిస్తారు.
3. ఆదివాసీ విద్యార్థులు ప్రతిభ విషయంలో ఎవరికీ తీసిపోరని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు.
4. రాష్ట్రంలో నిజామాబాద్, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ సూచించింది.

NAXALITES

ఛత్తీస్ గడ్ రాష్ట్రం నారాయణ్ పూర్ జిల్లాలోని అభూజ్మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది నక్సలైట్లు చనిపోయారు. ఈ ఎన్కౌంటర్ లో నక్సల్స్ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు చనిపోయినట్లు తెలుస్తోంది. ఆయన తలపై కోటి రూపాయల నజరానా వుంది. ఈ ఎదురు కాల్పుల్లో ఒక భద్రతా సిబ్బంది కూడా మరణించారు. నక్సల్స్ కదలికల గురించి సమాచారం అందుకున్న నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల రిజర్వ్ గాడ్ పోలీసు సంయుక్త బృందం రెండు రోజుల క్రితం ఆ ప్రాంతంలో గాలింపు చర్య చేపట్టిన సందర్భంగా ఈ ఎదురు కాల్పులు జరిగాయి.

NSD

NAXALISM

వచ్చే సంవత్సరం మార్చి 31 కల్లా నక్సలిజాన్ని నిర్మూలించడానికి మోది ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నారాయణ్ పూర్ లో జరిగిన  ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు చనిపోయారని, వీరిలో నిషేధిత సిపిఐ మావోయిస్టు అగ్రనేత, ఇతర నేతలు ఉన్నారని సామాజిక మాధ్యమంలో అమిత్ షా పేర్కొన్నారు.  మన దేశంలో గత మూడు దశాబ్దాల కాలంలో సిపిఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకుడు హతం కావడం ఇదే మొదటిసారని ఆయన అన్నారు. ఈ గాలింపు చర్య చేపట్టిన భద్రతా బలగాలను ఆయన అభినందించారు. బ్లాక్ ఫారెస్ట్ పోలీసు చర్య ముగిశాక ఛత్తీస్ గడ్, తెలంగాణ, మహారాష్ట్రలో 54 మంది నక్సల్స్ అరెస్టు అయ్యారని, మరో 84 మంది లొంగిపోయారని హోంమంత్రి వివరించారు.

NSD

AMRITH BHARAT

దేశ వ్యాప్తంగా అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లతో పాటు, తెలంగాణాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లకు ప్రధానమంత్రి నరేంద్రమోది రేపు ప్రారంభోత్సవం చేస్తారు. బేగంపేట రైల్వే స్టేషన్ ను మహిళా సిబ్బందే నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ తెలియజేశారు.  25 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో మహిళా సిబ్బంది నిర్వహణలో వున్న బేగంపేట రైల్వే స్టేషన్ ను పునర్ నిర్మించినట్లు ఆయన తెలిపారు.

(సౌండ్ బైట్ శ్రీధర్)

MSL

AB - WARANGAL

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను 25.41 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఆధునిక సౌకర్యాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా రోజువారీ ప్రయాణికులు మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్స్ : ప్రయాణికులు)

పిటిసి వరంగల్

SEETHAKKA

హైదరాబాద్ లో కొమరం భీం ఆదివాసీ భవనంలో ఈరోజు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025 విద్యా విజయోత్సవం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్, ఎంసెట్, జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో రాణించిన వివిధ విద్యాసంస్థల గిరిజన విద్యార్థుల ప్రతిభను తెలిపేందుకు ఈ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ దన్సరి

అనుసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆదివాసీ విద్యార్థులు ఎవరికీ తీసిపోకుండా తమ ప్రతిభను చాటారని అన్నారు. గిరిజన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్మానించారు.

PTC HYD

పొన్నం ప్రభాకర్

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మే 5వ తేదీన రాసిన లేఖకు కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రం వరకు 52 కిలోమీటర్ల డబుల్ లేన్ల రోడ్డును నాలుగు లేన్ రోడ్డుగా మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి ఆ లేఖకు స్పందిస్తూ తెలిపారు.

పిటిసి సిద్ధిపేట

ప్రభాకర్

తెలంగాణ రాష్ట్రంలో సన్నకారు, చిన్న కారు, రైతులు పడుతున్న బాధలను, వారికి ఎదురవుతున్న పలు సమస్యలను, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ - కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వివరించారు. ఢిల్లీలోని కృషి భవన్ లో ఈరోజు మంత్రిని కలుసుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించడం వలన వ్యవసాయ పంటలకు, వాణిజ్య పంటలకు,

ధాన్యానికి, పసుపుకి, పత్తికి, మిర్చికి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకుండా పోతోందని ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. ఫసల్ బీమా యోజనను అమల్లో తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ని ప్రభాకర్ కోరారు.

పి.ఎస్

KTR

కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ధ్వంసం చేసి, రాష్ట్రాభివృద్ధిని అధోగతిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ దృష్టి మళ్లింపు జిత్తులతో ప్రజలను మభ్యపెట్టలేదని అన్నారు. నల్గొండలో ఈరోజు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ప్రజల కష్టాలను విస్మరిస్తూ... బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నాటకాలాడుతున్నాయని విమర్శించారు. నల్గొండలో సుంకేశుల ప్రాజెక్టు రిటైనింగ్ వాలు కూలిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తారక రామారావు ఆరోపించారు.

PTC NLG

రాజన్న సిరిసిల్ల (సౌండ్ బైట్)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంచామని, ముస్తాబాద్ మండల వ్యవసాయాధికారి దుర్గరాజు చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

(సౌండ్ బైట్)

పిటిసి రాజన్నసిరిసిల్ల

ఆసిఫాబాద్ జిల్లా (సౌండ్ బైట్)

అసిఫాబాద్ జిల్లాలో బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జువైనల్ జస్టిస్ బోర్డు చైర్ పర్సన్ జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి అధ్యక్షతన బాలల సంరక్షణ అధికారి మహేష్ తో సీనియర్ సివిల్ జడ్జ్ యువరాజ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి వివరాలను వెల్లడిస్తూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, బాల్య వివాహాల నివారణ కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

(సౌండ్ బైట్)

పిటిసి అసిఫాబాద్

WEATHER

రాష్ట్రంలో నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మెదక్, మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల తదితర అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ సూచించింది. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి. దీంతో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. కాగా, హైదరాబాద్ లో ఈ మధ్యాహ్నం వర్షం కురిసింది. అక్కడక్కడ నీరు నిలబడి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

PN

CM – ALERT

హైదరాబాద్ తో పాటు, ఇతర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందువల్ల అధికారులు అప్రమత్తంగా వుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ వర్షాల వల్ల ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజలు సురక్షితంగా వుండేందుకు ముందు జాగ్రత్త చర్యలు

తీసుకోవాలని అన్ని శాఖలను ఆయన ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నగర పాలక సంస్థ, పురపాలక సంఘాలు రోడ్ల మీద నీరు నిల్వ వుండకుండా నిరోధించేందుకు, కరెంట్ సరఫరా అంతరాయాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

PN

**AMRITH BHARAT:** Three re-developed Railway stations including an all women-operated Begumpet Railway station will be inaugurated virtually by Prime Minister Narendra Modi along with 103 other Railway Stations across the country under the Amrit Bharat Railway station scheme. The railway authorities informed that all arrangements are in place for tomorrow's inauguration. The Chief Public Relation Officer of South-Central Railway, Sridhar informed our correspondent that the first all women-operated Begumpet railway station has been redeveloped at a cost of over 25 crore rupees. Karimnagar and Warangal stations have also been re-developed at over 25 crore rupees each with modern passenger amenities. (Soundbyte- Sridhar English for Urdu and Telugu) -------MSL 10

**SEETHAKKA:** An Academic Success Meet 2025 was held at Komaram Bheem Adivasi Bhavan in Banjara Hills in Hyderabad under aegis of Tribal Welfare Department today. The event celebrated academic achievements of tribal students from various educational institutions who excelled in 10th standard, Intermediate, EAMCET and JEE Mains examinations. Panchayat Raj Minister Dr Dhanasari Anasuya Seethakka was chief guest at the ceremony. In her address, the minister said today tribal students are no less than other students and proved their excellence. She lauded efforts of teachers who went extra mile to ensure students achieved top marks. She felicitated high-performing students and congratulated

dedicated teaching staff for their unwavering support in helping tribal students outperform even their peers from private institutions. PTC/HYD 11

**TRIBUTES:** Chief Minister A Revanth Reddy paid floral tributes to the statue of Bharat Ratna and former Prime Minister Rajiv Gandhi on his 34th death anniversary at Secretariat today. Speaking to the media on the occasion, Chief Minister credited Rajiv Gandhi for initiating economic liberalisation that laid foundation for a stronger economy. He also lauded his efforts to empower youth by lowering the voting age from 21 to 18, thereby encouraging their participation in democratic governance. He affirmed Congress party stands firmly behind India's armed forces and stressed national security should be above politics. State Minister Jupalli Krishna Rao, Pradesh Congress Committee President and MLC Mahesh Kumar Goud, party MLAs, MLCs, GHMC Mayor and several Congress supporters also paid tributes. MIDDAY 10

**NAXALITES:** At least 27 Naxalites have been killed in an encounter with security forces in Abujhmad area of Narayanpur district of Chhattisgarh. A top leader of the Naxalites Nambala Keshav Rao alias Basava Raju is also reported to have been killed in this encounter. He carried a reward of one crore rupees on his head. A security force personnel was injured during the exchange of fire. A team belonging to District Reserve Guard of Narayanpur, Dantewada, Bijapur and Kondagaon districts of Chhattisgarh started a joint operation two days ago after receiving tip off on the presence of a large number of Maoists and a top cadre of Naxalites in the area. NSD 9

**IPL :** In IPL T20 Cricket, Mumbai Indians will face Delhi Capitals at Wankhede Stadium today. The match is scheduled to begin at 7:30 p.m. local time. With an 85 per cent chance of rain, weather remains a major concern, and the Duckworth-Lewis-Stern (DLS) method could be needed to determine the result. NSD 4

**WEATHER:** Heavy Rain accompanied with thunderstorm, Lightning and gusty winds very likely to occur at isolated places in Nizamabad, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy,

Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm accompanied with Lightning and gusty winds very likely to occur at isolated places in North and South districts of Telangana in next 24 hours. A yellow alert has been issued to these districts. Meanwhile, Hyderabad city experienced rain this afternoon, plunging the city into gloomy weather. Water logging was reported in multiple areas and the flow of traffic was disrupted. Commuters who were caught off guard due to the rain took shelter at shops by the side of road.PN 11

**KTR:** BRS working president KT Rama Rao criticized Congress government for conspiring to destroy Kaleshwaram Lift Irrigation project and putting Telangana's growth at risk. He said Congress's diversionary tactics would not stop people from seeing through their failures. Addressing the media in Nalgonda today, Rama Rao said both the Congress and BJP were indulging in political theatrics, while ignoring real issues plaguing people. The former Minister also pointed to collapse of retaining wall at Sunkishala project in Nalgonda and government's continued inaction. PTC/NLG 8

**SC- JUSTICE VERMA:** The Supreme Court today refused to hear a petition seeking an FIR against High Court Judge Yashwant Varma over alleged cash recovery from his official residence in New Delhi. A Bench of Justices Abhay S. Oka and Ujjal Bhuyan noted that the chief justice had already forwarded the inquiry report and the judge's response to the President and Prime Minister. The Court said the petitioner must first approach the appropriate authorities. It found no need to examine other prayers in the plea. NSD 7

**NAXALISM:Union** Home Minister Amit Shah termed today's operation against Maoists in Chhattisgarh as a landmark achievement in battle to eliminate Naxalism. In a social media post, Shah said that in the operation in Narayanpur, security forces have neutralized 27 dreaded Maoists including general secretary of banned CPI-Maoist, topmost leader, and the backbone of the Naxal movement. He

noted that this is the first time in three decades of India's battle against Naxalism that a general secretary-ranked leader has been neutralized by nation's forces. He applauded the brave security forces and agencies for this major breakthrough. The Union Home Minister shared that after completion of Operation Black Forest, 54 Naxalites have been arrested and 84 Naxalites have surrendered in Chhattisgarh, Telangana, and Maharashtra. He stated that the Modi government is resolved to eliminate Naxalism before 31st of March 2026. NSD 12

**CM-ALERT:** Chief Minister Revanth Reddy directed officials across State to remain on high alert as Hyderabad and several other districts continue to receive heavy rainfall. With the India Meteorological Department forecasting more rain over the next three days, the Chief Minister urged all departments to take precautionary measures to avoid disruption and ensure public safety. Revanth Reddy instructed District Collectors to safeguard harvested grain at procurement centres and market yards. In Hyderabad, the Chief Minister ordered municipal and civic bodies to take immediate action to prevent water stagnation on roads and to avoid traffic disruptions and power outages. He called for close coordination between the Greater Hyderabad Municipal Corporation (GHMC), Police, Hyderabad Traffic Police, and the Electricity Department to address rain related challenges efficiently, an official statement said today. PN 12

**AB-WARANGAL:** The re-developed Warangal Railway Station will also been opened to public tomorrow. The re-developed station was done with the cost of 25.41 crore rupees which include passenger facilities like waiting room, three lifts, four escalators, foot over bridge among other facilities. Regular travellers spoke to our Akashvani correspondent and expressed happiness on the facilities provided.(**SB-Urdu**)